ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:18.07.2025 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్, పశ్చిమ బెంగాల్ లో పర్యటిస్తారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.
2. ఆరోగ్యకరమైన భారత్ కోసం ప్రభుత్వం ప్రోత్సహకరమైన సమగ్ర వైద్య విధానంతో పనిచేస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు.
3. రష్యా ముడి చమురుపై ఆంక్షల గురించి - భారత్ ఆందోళన చెందడం లేదని, మార్కెట్లో తగినంత సరఫరా ఉందని – పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు.
4. రానున్న ఐదు రోజుల్లో దేశ ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------

**PM - BIHAR - WB**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు బీహార్, పశ్చిమ బెంగాల్ లో పర్యటిస్తారు. తూర్పు చంపారన్ జిల్లాలోని మోతీహారీలో 7 వేల 200 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి జాతికి అంకితం చేస్తారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టుల్లో రైలు, రోడ్డు, గ్రామీణాభివృద్ధి, మత్స్య, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక రంగాలకు సంబంధించినవి ఉన్నాయి. బీహార్‌లోని ముఖ్యమైన నగరాలను ఇతర ప్రాంతాలకు అనుసంధానించే నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు. అనంతరం మోతీహారీలోని గాంధీ మైదానంలో జరిగే బహిరంగ సభలో

ప్రసంగిస్తారు. పాట్నాలోని పాటలీపుత్రలో వందే భారత్ రైళ్ల నిర్వహణ కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి బహుళ రైలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధానమంత్రి - శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ ప్రాజెక్టుల్లో చమురు, గ్యాస్, విద్యుత్, రైల్వేలు, రోడ్లు వంటి రంగాలు ఉన్నాయి. దుర్గాపూర్‌లో జరిగే ర్యాలీలో మోదీ ప్రసంగిస్తారు.

**NSD**

---------------------

**NADDA- HEALTH**

ఆరోగ్యకరమైన భారత్ కోసం ప్రభుత్వం ప్రోత్సాహకరమైన సమగ్ర వైద్య విధానంతో పనిచేస్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. నడ్డా ప్రభుత్వం లక్షా 77 వేల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను నిర్మించిందని, ఇవి నగరాల్లోనే కాకుండా దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించాయని తెలియజేశారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో టెలి కన్సల్టెన్సీ సౌకర్యాలు కూడా ఉన్నాయని మంత్రి చెప్పారు.

**Byte- Jagat Prakash Nadda**

**NSD**

---------------------

**REV. PM SOUTH KOREA**

దక్షిణ కొరియాకు చెందిన ప్రత్యేక రాయబారుల బృందం నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకుంది. భారత్-దక్షిణ కొరియా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు భారత్ నిబద్ధత కలిగి ఉందని ప్రధానమంత్రి మోదీ పునరుద్ఘాటించారు. గత నెలలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్‌తో తన సమావేశాన్ని మోదీ గుర్తు

చేసుకున్నారు. ప్రజాస్వామ్య దేశాల మధ్య సన్నిహిత సహకారం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు దోహదపడుతుందని మోదీ అన్నారు.

**NSD**

---------------------

**BJP- RAHUL**

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మపై - కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బిజెపి విమర్శించింది. బిజెపి అధికార ప్రతినిధి సయ్యద్ జాఫర్ ఇస్లాం నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల తీర్పు కారణంగానే బిశ్వ శర్మ ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పరిపాలనను ప్రజలు అభినందిస్తున్నారని, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో పరిపాలన విఫలమైందని ఆరోపించారు.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**-----------------**

**HARDEEP - OIL**

రష్యా ముడి చమురుపై ఆంక్షల గురించి - భారత్ ఆందోళన చెందడం లేదని, మార్కెట్లో తగినంత సరఫరా ఉందని – పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఉర్జా వార్త 2025లో మాట్లాడుతూ మంత్రి.. చౌక ధరలకు చమురు అందుబాటులో ఉన్న చోట నుండి భారత్ దిగుమతి చేసుకుంటుందని చెప్పారు. భారత్

గతంలో 27 దేశాల నుండి చమురు కొనుగోలు చేసేదని, ఇప్పుడు దాదాపు 40 దేశాల నుంచి కొనుగోలు చేస్తుందని మంత్రి వివరించారు.

**S/B HARDEEP PURI**

**NSD**

--------------------

**BIHAR SHIVRAJ**

ప్రధాన మంత్రి కృషి ధన్-ధాన్య యోజన కింద వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి దోహదపడాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలకు విజ్ఞప్తి చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్‌లోని పూసాలో ఉన్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ... వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి ఈ పథకం కింద 100 జిల్లాలను ఎంపిక చేసినట్లు చెప్పారు., కేంద్ర మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని విశ్వవిద్యాలయ విద్యార్థులు, పరిశోధకులను చౌహాన్ కోరారు. భారతదేశం బియ్యం ఉత్పత్తిలో స్వావలంబన సాధించిందని, 50 వేల కోట్ల రూపాయల విలువైన బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేస్తోందని శివరాజ్ సింగ్ అన్నారు.

**NSD**

--------------------

**DEFENCE- MISSILES**

ఒడిశాలోని చాందీపూర్‌లో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుండి నిన్న షార్ట్-రేంజ్ బాలిస్టిక్ క్షిపణులు - పృథ్వీ-II, అగ్ని-Iని విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పరీక్షలు వ్యూహాత్మక దళాల కమాండ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**NSD**

---------------------

**IMD- WEATHER**

రానున్న ఐదు రోజుల్లో దేశ ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. సీనియర్ IMD శాస్త్రవేత్త డాక్టర్ RK జెనామణి ఆకాశవాణితో మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్, ఆగ్నేయ ఉత్తరప్రదేశ్‌కు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు చెప్పారు. ఈ రోజ ఢిల్లీలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.

**S/B - R K JENAMNI**

కేరళ, మాహే, దక్షిణ కర్ణాటకలో రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని అక్కడ ఆరంజ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈశాన్య భారత్ లో రానున్న ఏడు రోజుల్లో ఒక మోస్తరు నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే కొనసాగే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------

**ODISHA-JITENDRA SINGH**

కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం సంయుక్తంగా నిర్వహించిన 'సుపరిపాలన పద్ధతులు' అనే రెండు రోజుల జాతీయ సదస్సును కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న భువనేశ్వర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పారదర్శకత, అవినీతి నిరోధక చర్యలు, క్రమబద్ధీకరించిన పరిపాలన ద్వారా పౌరుల జీవితాలను సరళీకృతం చేయడానికి సుపరిపాలన కొనసాగాలని స్పష్టం చేశారు.

**NSD**

---------------------

**MANDAVIYA-KHELO BHARAT**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియ నిన్న న్యూఢిల్లీలో ఖేలో భారత్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డాక్టర్ మాండవియ ప్రసంగిస్తూ... క్రీడలను ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలు, క్రీడా సమాఖ్యలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వంతో సహా అన్ని భాగస్వాముల సమిష్టి కృషి ద్వారా లక్ష్యాన్ని దేశం సాధించగలదని మన్సుఖ్ మాండవీయ అన్నారు.

**NSD**

--------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------------

**SHUKLA** **MP-I**

**18/07/2025**

**DEFENCE- MISSILES**

Ministry of Defence has said that Short-Range Ballistic Missiles - Prithvi-II and Agni-I were successfully test-fired from the Integrated Test Range in Chandipur, Odisha yesterday. The Ministry added that the launches validated all operational and technical parameters. These tests were conducted under the aegis of the Strategic Forces Command.

**CB/ANAND/0410**

**SHUKLA::ANJALI** **MP-I**

**18.05.2025**

**PM - BIHAR**

Prime Minister Narendra Modi will visit Bihar today. The Prime Minister will lay the foundation stone, inaugurate and dedicate to the nation multiple development projects worth over 7,200 crore rupees at

Motihari in East Champaran district. The development projects are related to Rail, Road, Rural Development, Fisheries, Electronics and Information Technology sectors. In a major initiative to boost rail connectivity in Bihar, the Prime Minister will flag off four new Amrit Bharat trains which will connect important cities of Bihar to other parts. The Prime Minister will also address a public meeting at Gandhi Maidan in Motihari. The Prime Minister will dedicate to the nation multiple rail projects. It includes automatic signalling between Samastipur-Bachhwara rail line that will enable smooth and efficient train operations on this section. Doubling of Darbhanga-Thalwara and Samastipur-Rambhadrapur rail lines are part of Darbhanga-Samastipur doubling project worth over 580 crore rupees that will enhance the capacity of train operations and reduce delays. The Prime Minister will also lay the foundation stone for multiple rail projects which include development of infrastructure for maintenance of Vande Bharat trains at Patliputra in Patna. Automatic signalling on 114 kilometres Bhatni-Chhapra Gramin rail line to enable streamlined train operations. Upgradation of traction system in Bhatni-Chhapra Gramin section to enable higher train speeds by strengthening the traction system infrastructure and optimising energy efficiency.

**DHARMENDRA/MOTIHARI/MAIL/0427**

**SHUKLA MP-1 18/07/2025**

**NADDA- HEALTH**

Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda has said that the government is working with a holistic approach to provide preventive, promotive and curative healtcare for a healthier India. Addressing an event in New Delhi, Mr Nadda said that the government has built 1.77 lakh Ayushman Aarogya Mandirs which are the first contact of any person with a health institution. He informed that these are not only functioning in cities but also extended to remote areas of the country. He added that the all these Ayushman Arogya Mandirs are also equipped with teleconsultancy facilities.

**(Byte- Jagat Prakash Nadda ) take from 8 minute onwards)**
**https://x.com/i/broadcasts/1yoJMoZYeEwKQ . <><><>**

**CB/ANAND/0350**

**GAURAV EP-I**

**17.07.2025**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall over Jammu and Kashmir, Himachal Pradesh, Uttarakhand, Uttar Pradesh during the next 5 days. The same rainfall has been estimated for Punjab, Haryana and Rajasthan till Saturday. Speaking exclusively to Akashvani News, Senior IMD Scientist, Dr. RK Jenamani said that a red alert has been issued for the entire Madhya Pradesh and South East Uttar Pradesh. He said that light rainfall is likely over Delhi today and the rainfall will increase gradually over the region from 19th of this month.

**(S/B - R K JENAMNI IN GNR MAIL)**

IMD also issued orange alert for heavy rainfall in Kerala, Mahe and South Interior Karnataka for the next three days.The Met department said, moderate rainfall at many places accompanied with thunderstorms and lightning is likely to continue over Northeast India during the next seven days.

**<><>RAHISUDDIEN/2023 HRS**

**GAURAV EP-I**

**17.07.2025**

**BJP- RAHUL**

The BJP today criticized the Congress leader Rahul Gandhi for his reportedly remarks against Assam Chief Minister Himanta Biswa Sarma. Talking to media in New Delhi, BJP Spokeperson Syed Zafar Islam said that Mr Sarma became the Chief Minister because of the people's mandate. He said, people appreciate the governnance model of BJP where it is in power and alleged that the Rahul Model has failed in the Congress ruled States like Himachal Pradesh, Karnataka and Telangana.

**(Byte- Zafar Syed Islam take after 1.30 minute onwards)**

**https://x.com/i/status/1945763366393516043**

**<><> Anand/1932 HRS**

**GAURAV EP-I**

**17.07.2025**

**REV. PM SOUTH KOREA**

A delegation of Special Envoys from South Korea met Prime Minister Narendra Modi in New Delhi today. Prime Minister Modi reaffirmed India's commitment to advancing the India-South Korea Special Strategic Partnership. He recalled his meeting with South Korean President **Lee Jae Myung** last month. Prime Minister Modi said close collaboration between the democracies contributes to peace, stability, and prosperity in the Indo-Pacific region.

**<><>Suparna/2005 hrs**

**GAURAV EP I**
**17.7.25**
**HARDEEP - OIL**

Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri today asserted that India is not concerned about sanctions on Russian crude as there are enough supplies in the market. Speaking at Urja Varta 2025 in New Delhi, Mr Puri stated that India will import oil from wherever it is available at the cheapest price. He highlighted that this is the new India where the government is not driven by pressure, but by impact. The Minister pointed out that India has diversified its sources of supply from buying oil from about 27 countries to around 40 now.

**(S/B HARDEEP PURI - https://x.com/HardeepSPuri/status/1945755800271790167 )**

**<><>Anand/ Suparna/ 2018 hrs**